## జనగామ చేరుకున్న ఎన్నికల సంఘం సైకిల్ ర్యాలీ



జనగామ చేరుకున్న ఎన్నికల సంఘం సైకిల్ ర్యాలీ

జనగామ చౌరస్తా, అక్టోబర్ 4 : ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ ర్యాలీ బుధవారం జనగామకు చేరుకుంది. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, సుహాసిని, వెస్ట్ జోన్ డీసీపీ సీతారాం సైకిల్ ర్యాలీకి ఘనంగా స్వాగతం పలికారు. చౌరస్తా నుంచి ర్యాలీ కలెక్టరేట్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య ఆదేశాల మేరకు జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి మూడు నియోజకవర్గాల్లో ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగంపై క్షేత్రస్థాయిలో ప్రజలందరికి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవడానికి విద్యా సంస్థల్లో ప్రత్యేక గ్రూపు ఏర్పాటు చేసి పకడ్బందీగా ఓటరు నమోదు చేసినట్లు అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మురళీ కృష్ణ, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో ప్రతిపక్షాల అడ్రస్ గల్లంతు

- రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి
- అయ్యంగారిపల్లిలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి



బీఆర్ఎస్‌లో చేరిన అయ్యంగారిపల్లి నాయకులు, కార్యకర్తలు

పాలకుర్తి రూరల్, అక్టోబర్ 4 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో ప్రతిపక్షాలకు డిపాజిట్ దక్కదని ఆ పార్టీల అడ్రస్ గల్లంతు ఖాయమని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అయ్యంగారిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి మంత్రి ఎర్రబెల్లి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్, నియోజక వర్గంలో తాను చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో భారీగా చేరుతున్నారన్నారు. తనను నమ్ముకుని పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ముస్కు కుమార్, ముస్కు యాకన్న, అనుముల మహేందర్‌లతో పలువురు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, సర్పంచ్ ముస్కు రజితాకర్ణాకర్, గ్రామ అధ్యక్షుడు నల్లరమేశ్, రేగుల నర్సయ్య, యశ్వంత్, యశ్వంత్, సంపత్, కుమార్, నెహ్రూ, సోమ్లానాయక్ పాల్గొన్నారు.

### సీఎం కేసీఆర్ పాలనలో ముస్లింలకు పెద్దపీట

ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

పాలకుర్తి రూరల్, అక్టోబర్ 4 : సీఎం కేసీఆర్ పాలనలోనే ముస్లింలకు పెద్ద పీట వేశారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ ఫయాజుద్దీన్ సహకారంతో రూ.22 లక్షలతో నిర్మించిన నూతన మసీద్‌ను మంత్రి ఎర్రబెల్లి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని మతాల సారంశం ఒక్కటే నన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లానాగిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పసునూరి నవీన్, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, సర్పంచ్ ముస్కు నిర్మల చంద్రబాబు, ఎంపీటీసీ యాదగిరి, మసీద్ అధ్యక్షుడు హబీబ్, పాషా,రఫీ, సలాం, బాబాఖాన్, హైమాద్, పులి ప్రభాకర్, అనుముల నర్సయ్య, నల్ల మహేందర్, ముస్కు ఉప్పలయ్య, ముస్కు కేశవరావు, మల్లారెడ్డి, ఎల్లయ్య పాల్గొన్నారు.

# ఖబడ్దార్ మోదీ..

- సర్పంచ్ స్థాయికి దిగజారి మాట్లాడావ్.. ఆది నుంచీ తెలంగాణ వ్యతిరేకివి..
- బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆగ్రహం




మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

జనగామ, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ) : పేదింటికి పెద్ద కొడుకుగా ఆడబిడ్డలకు సర్కారు సారె పంపుతున్న మహానుభావుడు సీఎం కేసీఆర్ అని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం జనగామ పట్టణ, మండల పరిధిలోని మహిళలకు బతుకమ్మ చీరెల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సబ్బండ వర్ణాల అభ్యున్నతికి కృషి చేస్తూ సర్వమతాలను గౌరవిస్తూ అన్ని వర్గాల మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి అని ప్రశంసించారు. రంజాన్, క్రిస్మస్ పండుగలకు నిరుపేద కుటుంబాలకు చెందిన ముస్లిం, క్రైస్తవులకు దుస్తులు పంపిణీ సహా బతుకమ్మ పండుగకు కూడా తెల్లరేషన్‌కార్డు ఉన్న కుటుంబాల్లోని 18 ఏళ్లు పైబడిన మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నదని చెప్పారు.

**ఖబడ్దార్ నరేంద్రమోదీ..**

ప్రధానమంత్రి స్థాయిలో ఉండి హుందాగా వ్యవహరించాల్సింది పోయి సర్పంచ్ స్థాయి వ్యక్తిలా దిగజారి తెలంగాణపైన, సీఎం కేసీఆర్‌పై నరేంద్రమోదీ వ్యాఖ్యలు చేయడంపై ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆడబిడ్డల చెమటతో దేశం యావత్తు బతుకుతోంది.. మా రాష్ట్రమే దేశాన్ని సాకుతోందన్నారు. కేటీఆర్ సీఎం కావాలంటే పార్లమెంట్ అప్రూవల్ కావాలా.. నీ సాయం ఎవరి కావాలి.. ఏం మాట్లాడుతున్నావ్.. మీ పార్టీ, మా పార్టీకి ఏం సంబంధం తప్పుడు వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం మోదీ ఖబర్ధార్ అంటూ హెచ్చరించారు. ప్రజలు ఆమోదించి ఎమ్మెల్యేలను ఎన్నుకుంటే సీఎల్పీ ఆమోదంతో కేటీఆర్ ముఖ్యమంత్రి అవుతారు తప్ప ప్రజాస్వామ్యంలో రాష్ట్రాలకు సీఎంను చేసే అధికారం భారత ప్రభుత్వానికి ఉంటుందా? అని ప్రశ్నించారు. నీకు తెలంగాణపై ప్రేమ ఉంటే నిధులు ఇవ్వు.. సోయి ఉంటే పెండింగ్ ప్రాజెక్టులు మంజూరు చేయాలని అని డిమాండ్ చేశారు. అన్ని మతాలు, కులాలను గౌరవించే సెక్యూలర్ పార్టీ మాది.. నీది దేశంలో లొల్లిలు పెట్టే మతత్వపార్టీ.. దేశానికి ఆదర్శంగా తెలంగాణ పథకాలు ఉన్నాయని ప్రశంసించింది కేంద్రం కాదా? అని ప్రశ్నించారు. మా ప్రభుత్వాన్ని పడేయాలని చూసి మీరే దొరికారు కదా మీది నీచమైన బుద్ధి కదా? అని మండిపడ్డారు. మా వాటా రావాలి..మా రాష్టం బాగు పడాలి.. నీ హీనత్వానికి.. అసమర్ధతకు నీ వ్యాఖ్యలు నిదర్శనమన్నారు. గెలిపిస్తే అన్నీ కక్కి స్తా అంటావా.. బాగు చేస్తున్నారంటూ తెలంగాణను ప్రశంసిస్తూనే.. ఒక్క వాగ్దానం అన్నా నిలబెట్టుకున్నావా అని ప్రశ్నించారు. తెలంగాణను తీర్చిదిద్దుతున్న కేసీఆర్‌ను దేశం యావత్తు ఆహ్వానిస్తున్నదని, భవిష్యత్‌లో ఎర్రకోటపై గులాబీ జెండాను ఎగరేస్తారని చెప్పారు. మోదీ వ్యాఖ్యలు గర్హనీయం.. ఆక్షేపనీయం.. ఖండిస్తున్నాం.. నిరసన తెలుపుతున్నామని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి అన్నారు. ఉచిత పథకాలు బంద్ చేయాలి అంటారా.. దమ్ముంటే దేశంలో సంపద పెంచి దేశమంతా పంచు తెలంగాణ మాదిరిగా అని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, బచ్చన్నపేట ఎంపీపీ నాగజ్యోతి, నర్మెట ఎంపీపీ గోవర్ధన్, తరిగొప్పుల జడ్పీటీసీ పద్మజ, సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు శారద, మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్లు బండ పద్మ, సమద్, పాండు, సుధా, ప్రేమలతారెడ్డి, నాయకులు బైరగోని యాదగిరి, కనకయ్య, శివరాజ్ పాల్గొన్నారు.

### వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

జనగామ చౌరస్తా: సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తుందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్‌లో జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, విశిష్ట అతిథిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుహాసిని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు కష్టపడి తమ పిల్లల్నీ ప్రయోజకులుగా తయారు చేస్తే, వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు అండగా ఉండాల్సిన పిల్లలు వారిని నిరాదరణకు గురి చేయడం బాధాకమన్నారు. తల్లిదండ్రుల పోషణ, యోగ క్షేమాలు తమ బిడ్డలు పట్టించుకోవాలని ప్రభుత్వం ప్రత్యేక ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేసి వృద్ధులకు అనుకూలంగా తీర్పు ఇస్తుందని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ సుహాసిని మాట్లాడుతూ వయోవృద్ధుల కోరిక మేరకు జిల్లా కేంద్రంలో 500 గజాల ప్రభుత్వ స్థలం కేటాయించడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం సీనియర్ సిటీజన్లు ఎర్రోజు రామస్వామి, సరాబ్ వీరన్న, అంబటి రాజయ్య, గాదె క్యాథరిన్, జీఎస్ మల్లారెడ్డి, యాదవరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, పీ లక్ష్మయ్య, కే బాలయ్య, జనార్ధన్‌రెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి జట్టి జయంతి, డీఎంహెచ్‌వో చేపూరి ప్రశాంత్, ఆర్డీవో మురళీకృష్ణ, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, ఎఫ్ఆర్వో రాజు, సీడీపీవో విజయలక్ష్మి, ప్రసాద్, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామస్వామి, జీఆర్‌టీఏ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

**ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్ ప్రారంభం..**

జనగామ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తాలో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్‌ను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, వెస్ట్‌జోన్ డీసీపీ పీ సీతారాంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి మాట్లాడుతూ జిల్లాగా ఆవిర్భవించిన తర్వాత తమ అవసరాల కోసం పట్టణ కేంద్రానికి వచ్చే ప్రజల సంఖ్య భారీగా పెరిగిందని తెలిపారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండడానికి మున్సిపల్ శాఖ నుంచి రూ.10 లక్షలు, జిల్లా కలెక్టర్ ద్వారా రూ.8 లక్షల నిధులు కలిపి మొత్తం రూ.18 లక్షలతో అధునాతమైన ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలందరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కే దేవేందర్‌రెడ్డి, అర్బన్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, కౌన్సిలర్లు పాండు, కర్రె శ్రీనివాస్, సమద్, కోఆప్షన్ మెంబర్ మసిఉర్ రెహమాన్, బీఆర్ఎస్ నాయకులు పసుల ఏబెల్, డాక్టర్ సుల్తాన్ రాజా, ఊడ్గుల నర్సింహులు, మల్లిగారి రాజు, గుర్రం నాగరాజు, ఉల్లెంగుల సందీప్, లెనిన్, మంగ రామకృష్ణ, తిప్పారపు విజయ్, చిన్ని, మోతె ఐలయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**SHUTTERS FOR RENT**
★నిర్మల మాల్ నందు 12, 13 నెంబర్లు కలిగిన రెండు షటర్లు పొడుగు–20, వెడల్పు–24 గా ఉన్నవి. కిరాయికి ఇవ్వబడును. సంప్రదించండి K.Naveen, 6304966225, 9912819164.
NTW-315335

**PLOT FOR SALE**
★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 1 గుంట భూమి 2 లక్షలు మాత్రమే (121 గజాలు). యాదాద్రి దగ్గర... ఆలేరు వద్ద. అతి తక్కువ ప్లాట్లు కలవు. Cont: 8008091512. స్పాట్ రిజిస్ట్రేషన్.
NT-317956

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**CHANGE OF NAME**
I, the under signed SIRASANI VASANTHA KUMARI W/o BERI VIREEN (New Name) previously called BERI VASANTHA KUMARI W/o BERI VIREEN (Old Name) and Residing at H.No. 9-3-1, Girmajipet, Warangal. T.S., India and Solemnly Declare.

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565